
# జీవచ్ఛవాలు

ఒకోక్క వ్యక్తి విషయంలో భగవంతు బాధపడమని గానిమాను! అవుతే యిందులో ఎందుకిలా కఠినంగా ప్రవర్తిస్తాడా? భగవంతునిమీద మనం నిందవి వదేస్తాంగానీ అనిపిస్తుంది. వాళ్ళ ఆశయాలకీ, ఆశయాలకీ పెద్దలు కొంతవరకూ బాధ్యులో అలో త్మతిరేకంగా నిర్ణయించి జీవితాంతంవరకు ఏంచం. అందులో ప్రస్తుతం కాలం మరీ విపరీతంగా తయారయ్యింది. ముఖ్యంగా ఆడ పిల్లలున్న తలిదండ్రులు చెందినవారు చూస్తున్నారూ, అంత్యే తమ కూతురు సుఖంగా బాధపడకుండా వుండేటు కాలని. ఆ నిర్ణ యించటు మన్నది ఒకోక్కసారి విపరీతమవు తూవుంది. ఒకోసారి దుఃఖపూరితమయ్యే అవకాశాలు న్నాయి.

సరస్వతి పెళ్ళి నిశ్చయమయింది. కాని సరస్వతికి యిష్టం లేదు... నేను ఆ మనిషి నచ్చ లేదు; ఈ బాధ యెవ్వరూ వున్నదే అంటూ లేదా! లేకపోలేదు. సరస్వతి కి వచ్చిన వరుని విచిత్రంగా యెదురైంది. వరు డెలా నప్పుతాడని నల్లగా, లావుగా, చామనఛాయ పొడవుగా వుంటాడు — ఆమె మాత్రం పచ్చటి తీవెలా, పచ్చగా, సన్నగా వుంటుంది. నిజం



శ్రీ ముద్దంశెట్టి హనుమంతరావు

చెప్పాలంటే వాళ్ళిద్దర్నీ ఓ దగ్గర నిల్చుండ బెడితే పులి ముందు పిల్లిలా వుంటుంది సరస్వతి.

వరునికి బాగా డబ్బుంది... ఎమ్.ఏ. ప్యాస్ ఆలో పని. కిలకి ద్యోగం లేనివాళ్ళు అయిదు వందలు వరకు జీతం అందుకుంటాడు. సరస్వతి తండ్రి కలిమిపై బాగా గురివుంది. తన కూతుర్ని అతని పరం చేస్తే ఆమె జీవితం కష్టాలకి దూరంగా వుంటుందనుకొన్నాడు. అనుకున్నాడే గాని ప్రారంభదశలోనే కూతురికి కష్టం కలుగుతుం దని వూహించలేకపోయాడు.

సరస్వతి యీ సంబంధానికి యిష్టపడ లేదని విన్న క్షణంలో తండ్రి రామారావు నిర్విణ్ణు డై పోయాడు. తనింత మంచి సంబంధం చూస్తే మాత్రం కిందుకు నిరాకరిస్తోందా అని ఆశ్చర్యపోయాడు. అంతు దొరక లేదు. ... సమాధానపర్చాలని ప్రయత్ని ... సమాధానపర్చాడు ... సరస్వతి తండ్రి దగ్గర ...

ఆనాటి దరిద్రనారాయణుని ఉనికి

(పోరుబందరులోని ఓ చేలుని మందిరము)

—ఫొటో: శ్రీ పి. అనంతరెడ్డి

వల్ల మాట్లాడలేకపోయింది. ఎదిరించలేకపోయింది. మౌనం అర్ధాంగీకారం అనుకున్న రామారావు తన అభిప్రాయం మార్చుకోలేకపోయాడు.

సరస్వతి మరీ కుమిలిపోయింది. తను ధైర్యం తెచ్చుకుని స్పష్టంగా తండ్రితో యెందుకు చెప్పలేకపోయింది? నాన్న తన బాధని అర్థంచేసుకోలేకపోయాడు....మనసుని తెలుసుకోలేకపోయాడు. తను ఏం చేస్తుందిప్పుడు? వువ్వెత్తుగా పొర్లుకొస్తూన్న దుఃఖాన్ని ఆపుకోవాలని ప్రయత్నిస్తుంది సరస్వతి. కాని లాభం లేకపోతూంది. లావా ప్రవాహంలా నిరాటంకంగా పొర్లుకొస్తుంది కన్నీరు....

రోజులు సమీపిస్తున్నయ్. తలుచుకుంటే సరస్వతికి భయం ఆవరిస్తుంది. ఎలా తప్పించుకోవటమా అన్నది పెద్ద సమస్యయింది సరస్వతికి. సమస్యని విడదీయలేక సతమతమౌతుంది. అక్క జానకి జీవితం జ్ఞాపకానికొచ్చింది. అక్క జీవితంలా తన జీవితమూ నాశనమౌతుందా? అక్క యిప్పుడు నిర్జీవ ప్రతిమలా చావలేక బ్రతుకుతుంది. ఏం చేస్తుంది? తలిదండ్రుల తప్పుకు తను బాధ్యురాలై దుఃఖం అనుభవిస్తుందక్క.

అక్కకూ, తనకూ భేదంవుంది. బావ బాగానే వుంటాడు. ఆ మాటకొస్తే అక్క కంటే బావే అందంగా వుంటాడు. అయినా బావంటే అక్కకు పరమ అసహ్యం....అసహ్యం యెవ్వరికీ తెలీదు....అక్క ప్రవర్తనలోనే అగుపిస్తుంది అసహ్యత. అక్క యెప్పుడూ చాటుగా కుములుతూ యేడుస్తుండటం తను ఎన్నోసార్లు చూసింది. కారణం అడిగింది కూడా. చెప్పలేదు .... చెప్పదు .... ఎవ్వరికీ చెప్పదు. బావతో మనసిచ్చి మాట్లాడదు. బావ పిల్చినా పలకదు. సరికదా, నిర్లక్ష్యంగా జవాబిస్తుంది. ఎందుకో అంత అసహ్యం.... అంత కోపం...అప్పుడప్పుడు అక్క జీవితంలో తనేదీ సాధించలేనట్టు, సుఖాన్ని పొందలేనట్టు నిరాశామయంగా మాట్లాడుతుంది అక్క. ఈ చిన్న వయసులోనే యెంత నిరాశ నిండిపోయింది అక్క హృదయంలో? ఎందుకో ఆ నిరాశ....తనకూ యేం అంతు చిక్కకుండా వుంది. అక్క మొదటే బావని పెళ్ళిచేసుకోనంది....నాకే ఆశ్చర్యమేసింది. అంత అందంగా వున్న బావని యెందుకు నిరాకరిస్తుందా? అని. అమ్మా, నాన్నా దగ్గర సంబంధం విడిచిపెట్టకూడదని బలవంతపరిచారు. అంతా పట్టుపట్టడం అక్క మాట్లాడలేకపోయింది.... ఎదిరించలేకపోయింది. అక్కలో బలహీనతే! అక్కలో అటు మేమిటి? యిప్పుడు తనుమాత్రం యేం చేయగలుగుతుంది? ఎవర్ని మొఱపెట్టుకున్నా విన్పించుకోరేం? అక్క కూడా తన బాధ అర్థం కాదా? ఎందుకు కాదు .... అర్థమౌతే మాత్రం యేం చేస్తుంది?....నాన్నని యెదిరించే ధైర్యం లేదు....ఆ ధైర్యం వుంటే తన జీవితమే బాగుపడ్తుండేది....



# ఈనాటి దరిద్రనారాయణుని ఉనికి

(పోరుబందరులోని గాంధీ స్మారక భవనము.
బాపూజీ పుట్టిన గృహము యిదే)

—ఫొటో: శ్రీ పి. అనంతరెడ్డి

సరస్వతి యీ ఆలోచనలతోనే సతమతమౌతూంది. ఏం చేయాలో, ఇంకెలా నచ్చచెప్పాలో తోచలేదామెకు. జానకి కూడా తను సాగిస్తున్న అంధకార జీవితాన్ని జ్ఞప్తికి తెచ్చుకుని చెల్లెలి భవిష్యత్తును వూహించుకుంటుంది. ఆమె కళ్ళు జలదరించిపోయింది. ఆమె మాత్రం యేం చేస్తుంది? ఎన్నో విధాల తండ్రికి చెప్పింది. రామారావుకి తోచిన పనిచేశాడు.

అతనిది రాతిగుండె కాదు...పిల్లల భావాలకి పిచ్చిగా కన్పిస్తాయి. వాళ్ళ సుఖం కోరే తను ప్రవర్తిస్తున్నట్టు భావిస్తాడు.

"మాధవ జానకీ! నువ్వు అందం, ధనం, విద్య—యివన్నీ కేంద్రీకరించిన వ్యక్తి కావాలంటే యెవ్వరూ దొరకరమ్మాయ్... వీటిలో యేదో ఒకటి లోపముంటుంది. ఆ లోపాన్ని మనం పైమాపు మాడాలమ్మా" అన్నాడు రామారావు. జానకి కూడా తండ్రి మాటల్లో కొంత సత్యం వుందనుకుంది. కాని బలవంతపు పెళ్ళా?

"అక్కౌను నాన్నా! మనం సహించి భరిస్తే భూమ్మా లేదు. ఏ లోపాన్నయినా పైమాపు చూడొచ్చు. కాని యిష్టం లేనప్పుడు బలవంతంగా ముడిపెట్టడం నా జీవితంలా నే తయారవుతుంది నాన్నా చెల్లిది కూడా" అంది అప్రయత్నంగా. అన్న తరువాత నాలుక కొరుక్కుంది తొందరపడ్డందుకు. రామారావు చకితుడయ్యాడు.

"నీ జీవితం పాడయ్యిందా? బంగారంలాంటి భర్త..." అన్నాడు రామారావు ఆశ్చర్యంగా. నాన్నకింకా తెలీదు తనలాంటి జీవితం గడుపుతుందో అనుకుంది జానకి. ఆ విషయంపై తండ్రితో యింకా తర్కించాలని ఆమెకు లేదు.

"నా మాటకేంగాని నాన్నా, చెల్లి విషయం కాస్త ఆలోచించండి....యీ ప్రయత్నానికి పూర్తిగా విముఖత చూపుతుంది. నిర్విరామంగా యేడుస్తుంది. ఈ సంబంధం నిశ్చయమైన దగ్గర్నుంచి దాని లా చిక్కిపోయిందో చూశారా?" అంది జానకి. రామారావు వినిపించుకోలేదు. అతని ఆలోచనకి తరుణం మించిపోయింది. మాటిచ్చేశాడు. కాకపోయినా, కాబోయే అల్లుడిపై యెంతో ఆశ వుంది. ఇంకా పెద్ద ఆఫీసరౌతాడు....అల్లుడు పెద్ద పదవుల్లో వుండటం యే మామకు సంతోషం కాదు?

"నీకింకా చిన్న వయసులో వున్నావు జానకీ! ప్రపంచాన్నింకా తెలుసుకోలేదు.... చెల్లితో పరిసమానంగా నువ్వూ ప్రవర్తిస్తే యెట్లా చెప్పు? అల్లాంటి అల్లుడు మనింట్లో అడుగు పెట్టడం యెంత దుర్లభమో ఆలోచించు... చెల్లికి నువ్వూ కాస్త నచ్చజెప్పమ్మా యిది" అనేసి మరేం తను వినదలుచుకోలే దన్నట్లుగా తన గదికి పోయాడు రామారావు.

జానకి ముఖం వాడిపోయింది. తన జీవితం యెలానో పాడయింది. అంధకారం ఆవరించిన పరిసరాల్లో వెలుగు మరి రాదు. ఏవిటో నాన్నంటాడు—బంగారంలాంటి భర్తని.... యితరులకి పరగా కన్పిస్తున్నాను కదూ బావ! బంగారమే అనుకుంటారు. హృదయం బంగారమైనా, ఇనుమైనా యెవ్వరికి తెలీదు. తెలుసుకోవాలని ప్రయత్నించరు...ఎందుకు ప్రయత్నిస్తారని? వాళ్ళకేం అవసరం? అనుకుంది జానకి. చెల్లి విషయంలో నాన్న మరి మనసు మార్చుకోడన్న నిశ్చయానికి వచ్చింది.

* * *

సరస్వతి పేయి కళ్ళతో అక్కకోసం యెదురుచూస్తుంది. అక్క తండ్రి దగ్గరికి వెళ్ళింది. నాన్నకి నచ్చజెప్తుంది...సాధిస్తుంది .... అప్పుడైనా నాన్న మనసు మార్చుకుంటాడేమో! అంత అదృష్టమా తనకు అనుకుంది సరస్వతి. చీమ చిటుక్కుమన్నా అక్క వస్తుందేమోనని ఆశతో, మెలకువతో చూస్తోంది. ఆమె హృదయం వేగంగా కొట్టుకుంటూంది. అక్క వచ్చిన వరకూ భయంగానే వుంది సరస్వతి.

జానకి తండ్రిదగ్గర్నుంచి భారంగా అడుగులు వేసుకుంటూ మ్లానవదనంతో వచ్చింది.

"నాన్నగారేమన్నారక్కా?" ఆత్రంగా అడిగింది సరస్వతి. జానకి చప్పున జవాబు చెప్పలేకపోయింది. చెల్లెలి వ్యథ, ఆత్రం చూసి ఆమెకి జాలేసింది...గుండె పగిలిపోయింది. బాధ, వ్యథ అంటే యేమిటో తనకి తెలుసు—నాన్నకి తెలీదేమో! అనుకుంది జానకి. అలా అనుకోక తప్పలేదు అప్పట్లో.

"చెప్పక్కా? యేమన్నారూ?" ఒత్తిడి చేసింది సరస్వతి. అక్క ముఖంలో విచార రేఖలు ఆమెకి స్పష్టంగా అగుపించటంతో గాబరా చెందింది. ఆమె దుఃఖం వుప్పెనలా పొంగిపోతోంది. కళ్ళవెంట అప్పుడే కన్నీరు జాలువారుతూంది. అక్క మౌనంలో విషాదాన్ని అర్థం చేసుకుంది. చివరకి జానకి చెప్పక తప్పింది కాదు.

"నాన్న మనసు మార్చుకోలేదే సరూ! యిక మార్చుకుంటాడన్న నమ్మకం కూడా లేదు" అంది జానకి బాధగా. చెల్లెలి ముఖంలోకి చూడలేకపోయింది. సరస్వతి పెదవులు తెగిన పూమాలలా వాలబడిపోయింది.

"నాన్న హృదయమింత కఠినమైనదా, అక్కా?" అంది ఏడుపు స్వరంతో సరస్వతి.

"కాదు సరూ! వ్యథ అంటే యేమిటో వాళ్ళకు తెలియదనుకుంటాను. తెలుసే యింత పట్టుదల పట్టరు. వాళ్ళు యెప్పుడూ వ్యథ ననుభవించలేదు....యిప్పుడు మనం అనుభవిస్తున్నాం....వాళ్ళకెలా తెలుస్తుందా బాధ....పాపం, మన సౌఖ్యంకోసమే యేర్పాట్లు చేస్తుంటాననుకుంటారు" అంది జానకి చెల్లెలి ముఖంలోకి చూస్తూ. సరస్వతి దిగజారిపోయినట్లుగా అక్క పక్క కూలబడింది....ఆమె కేం తోచటంలేదు. శూన్యంలోకి చూస్తుంది. ఏది అగమ్యం....దూరంగా చెట్లు, గుట్టలు మాత్రం కన్పిస్తున్నాయ్. తనలా అక్క కూడా బాధపడుతుందని, వ్యధ చెందుతుందని అంటుంది. ఎందుకు బాధపడుతుందో తనకూ తెలీదు. తనంటే కాబోయే భర్త బావుండడని, పిసనారి జాలి పడటమని భావించుకుంటుంది...కాని బావ యెంతో బాగున్నాడని అక్క యెందుకు బాధపడుతుందో! తనూ ఆ సంగతి తెలుసుకోవాలి. తన వ్యధని అక్క భాగం పంచుకుంటుంది .... అక్క బాధలో తనూ భాగం పంచుకోవద్దూ! అనుకుంది సరస్వతి.

"అక్కా...." యేదో ఆలోచిస్తూ సంబోధించింది సరస్వతి.

"ఏం సరూ?" చెల్లెలి మోహంలోకి చూసింది జానకి.

"నీకూ యిష్టం లేకుండా బలవంతపు పెళ్ళి చేశారుకదూ?" అంది సరస్వతి. జానకి త్రుళ్ళిపడింది. అసలు యిప్పుడు దీని కెందుకూ? అయినా చెప్పక తప్పుతుందా?

"కాదే...యేం?" అంది జానకి.

"ఏం లేదు గాని, నీ కెందుకే అంత వ్యధ? బావ అంత బావుండలేదా?" అమాయకంగా అంది సరస్వతి. చెల్లెలి అమాయకత్వానికి నిట్టూర్చింది జానకి. దానికేం తెలుసు లోకపు పోకడలు—అందచందాలు? బాహ్య సౌందర్యంలోనే యిమిడిపోయిందనుకుంటుంది జీవిత మాధుర్యం—అవి తప్ప ఒక్కొక్క మనస్తత్వాలు ఒక్కోలా వుంటాయనుకుంటుంది జానకి.

"బాహ్య స్వరూపాలు అంత ముఖ్యమైనవి కావు సరూ! అలాగని ఓ అవిటి వ్యక్తిని కట్టుకోమని చెప్పను...మనిషన్న తరువాత హృదయం మంచిది వుండాలి.... అందంగా వున్నవాళ్ళ హృదయాలు మనిషింగా వుంటాయనుకోవటం పొరపాటు" అంది జానకి. ఇంతవరకూ తన జీవిత రహస్యం యెవ్వరికీ చెప్పలేదు ...చెప్పననుకుంది. కాని యిప్పుడు చెల్లికి చెప్పాలి....తప్పదు.

"బావ హృదయం మంచిది కాదా, అక్కా?" చప్పున అడిగింది సరస్వతి. నిజంగా ఆమె కాశ్చర్యం కలిగించింది అక్క అభిప్రాయం. అప్పటివరకూ బావలాంటి వ్యక్తే లేడనుకుంది సరస్వతి. చెల్లెలు యిప్పుడే [illegible] బాధ కలిగి వున్నట్లు అనిపించింది జానకికి.

(మిగతా 54 వ పేజీలో)

# ★ ★ జీవచ్ఛవాలు ★ ★

(20 వ పేజీ తరువాయి)

ఇష్టంలేని భర్తతో జీవించటం అలవాటుపడినా, వెంకట మనసులో హత్తుకున్న అసహ్యభావం యింకా పోలేదు. ఇప్పటికీ తన భర్తని అసహ్యించుకుంటుంది.

"హృదయాలు మంచి చెడ్డలు తెలుసుకోవటానికి ఎంతో కాలం పట్టదు సరూ! బావ హృదయం నే నెప్పుడో కనిపెట్టాను. ఇంతవరకూ యీ విషయం నే నెవ్వరితోనూ చెప్పలేదు....నీతో చెప్తున్నా; బావ నా చిన్నప్పట్నుంచీ మనింట్లోనే మెసుల్తూండే వాడు....నా పెళ్ళికి రెండు సంవత్సరాల ముందు మాట. అప్పుడు బావని చూచి చీదరించుకుంటూండేదాన్ని. ఎప్పుడూ అదోలా నా వేపు చూస్తూండేవాడు .... నవ్వుతూండేవాడు. నాకి వన్నీ యిష్టముండేవి కావు. ఎప్పుడూ నన్ను తాకాలని ప్రయత్నంతోనే వుండేవాడు. అప్పుడే నా హృదయంలో అదోలాంటి విహ్యభావం బావపై యేర్పడింది. ఒక రోజు ఏమయిందో తెలుసా...?" అని ఆపింది జానకి....ఏమని చెప్పాలా అనుకుంటున్నారేమో నని నలువేపుల చూసింది.

"ఒకరోజు ఏమయిందక్కా?" అంది సరస్వతి. అక్కకి మరింత దగ్గరగా వస్తూ ఆమె కేందుకో వినాలని కుతూహలంగా వుంది.

"ఒకరోజు అమ్మ వంటగదిలో వుంది. నువ్వు స్కూలుకి పోయావు. నేను నిలువుటద్దం ముందు తల దువ్వుకుంటూంటే బావ వచ్చాడు. ఏదో జారిపడినట్లు, వెదుకుతున్నట్లు అక్కడక్కడే తిర్గాడుతున్నాడు. ఎప్పటికీ కదలడు. అతని యెదుట వుండటం నా కిష్టం లేదు. చిన్నద్దం, దువ్వెన పట్టుకుని అమ్మ కెదురుగుండా పోవాలనుకుని బయలుదేరాను. బావ అడ్డంగా వచ్చాడు. తప్పించుకున్నాను. అయినా బావ నన్ను విడిచేటట్టు లేడు. రెక్క పట్టుకున్నాడు. నే నరుమానిస్తూనే వున్నా, యేదో మూర్ఖత్వం బావలో తొంగిచూస్తుందని. అలాగే అయ్యింది. కోపంతో విదలించుకోబోయాను. రెండు చేతుల్తో నన్నదుముకొన్నాడు బావ.... నా చేతిలోని అద్దం క్రింద పడింది.

"ఏవిటి పడిందే జానకీ?" అమ్మ కేక పెట్టింది వంటగదినుండి. బావ ఆ కేక విని యేం తెలీనట్లు జారుకున్నాడు. అమ్మ వచ్చింది. అద్దం పగిలివుండటం చూసింది.

"ఎలా పడిందే?" అంది అమ్మ.... "జారి పడిం"దన్నా. అబద్ధమాడాను. నిజంగా జారి పడలేదు....మా యిద్దరి పెనుగులాటలో పడింది. నిజం యెలా చెప్పేది? బావ మూర్ఖత్వం బయటపెట్టాలని వున్నా, బయటకేం చెప్పలేకపోయాను. అవమానం నన్ను దహించుకుపోయింది. అప్పటికే బావంటే అసహ్యంతో వున్నానేమో, యీ సంఘటనతో మరీ మనసు విరిగిపోయింది. బావ యెదురుగా వుంటే, నాగుపాము ముందర నిల్చున్నట్లే వుంటుంది నాకు...." అంది నిట్టూరుస్తూ జానకి. సరస్వతికి ఆశ్చర్యం కలిగింది. బావ యింత నీచుడా?

"బావ యింత కపట హృదయం గలవాడని యెప్పుడనుకోలేదక్కా.... పెళ్ళయింతర్వాత కూడా నీ వీ అభిప్రాయం మార్చుకోలేదా?" అంది సరస్వతి. ఇదీ గట్టి ప్రశ్నే! పెళ్ళయింతర్వాత అభిప్రాయాలు మారిపోకూడదూ?

"మనసులో యేదేనా అభిప్రాయం నాటుకుపోయిందంటే, దాన్ని మళ్ళా మార్చుకోవటం కొందరికి చేతకాదు. ఆ కొందరిలో నే నొకర్తిని. మార్చుకుందుకు అవకాశాలున్నా మార్చుకోలేను....అందుకే బావని మొదట్నుంచీ అసహ్యించుకుంటూ వస్తున్నా....ఇప్పటికీ అతనిపై సానుభూతి కలగదు....అంతకంటె నే నేం చేయలేను సరూ! నా మనస్తత్వం అది. జీవచ్ఛవంలా జీవితాంతం వరకూ యిలానే జీవితాన్ని గడిపేస్తా. ఆ జీవితాని కిప్పుడే అలవాటు పడిపోయాను" అంది జానకి కన్నీరు చీర చెరగుతో తుడుచుకుంటూ. అక్క విషాదగాథని వింది సరస్వతి. అక్క స్థలంలో మరొకరుంటే తప్పకుండా మనసు మార్చుకుని సుఖమైన సంసారం గడిపేవారే! కాని అక్క మారదు....

"నన్నిప్పుడేం చెయ్యమంటావక్కా! నీలాగే బాధని సహిస్తూ వ్యథతో కుళ్ళిపోమంటావా? నరకద్వారంలో అడుగుపెట్టమంటావా? నాకు ఆయన్ని చూసిన దగ్గర్నుండి చెప్పలేని భయం ఆవరించింది.... పులుల బోనులో పడుతున్నానేమో నన్న ఆ వేదన పుట్టుకొస్తుంది....ఏం చేయమంటావు చెప్పక్కా....?" ఏడుపు అంకించుకొంటూ అంది సరస్వతి. జానకి హృదయము నీరైపోయింది. చెల్లెల్ని ఎలా సముదాయించాలో అర్థంకాలేదు.

"సహించు సరూ! మనమేం చెయ్యగలం?....అందుకే మనల్ని అబల అన్నారు."

"సహించలేనక్కా! ఆ నరకంలో అడుగు పెట్టలేను. అంతకంటె ఆత్మహత్య చేసుకోవటం ఉత్తమం అనిపిస్తుంది", అంది సరస్వతి. జానకి త్రుళ్ళిపడింది. చెల్లెలి వేపు భయంగా చూసింది.

"ఏమిటో సరూ! విపరీతంగా మాట్లాడుతున్నావ్....వద్దు చెల్లీ! ఆ తలంపే వద్దు! ను వాత్మహత్య చేసుకోగానే సరా....అపనింద యెవరికొస్తుందంటావ్? నీకు....తల్లిదండ్రులకు; ఇందులో యేం లాభం వుంది చెప్పు?"

"స్వర్గం వుంది కదక్కా....నా సుఖం కోసం....నరకంనుండి తప్పించుకోవటాని—"

"ఆత్మాకి జ్ఞానం నాకు లేకపోయిందనుకున్నావా, సరూ! నే నెందుకు భరిస్తున్నానో అంధకారంలో సజీవ సమాధిలా యెందుకు జీవిస్తున్నానో....?"

"నన్నూ అలాగే జీవించమంటావా అక్కా?"

"జీవించాలి సరూ! తప్పదు....ఎవరి ఖర్మ యెలా వుందో యెవరు చెప్పగలరు? మనిద్దరి జీవితాలు ఒకే కారణాలకి కాకపోయినా, వివిధ అసంతృప్తులకి బలియయ్యాయనుకుందాం.... నేను నా మనసు మార్చుకోలేకపోయాను. అది నాలోని బలహీనతేమో! నువ్వయినా మనసు మార్చుకుని ఆయనపై సానుభూతి చూపగలవేమో ప్రయత్నించు సరూ!" అంది జానకి చెల్లెల్ని నిమురుతూ. ఆమె కళ్ళు చెమ్మగిల్లాయి. "నేనూ మార్చుకోలేనక్కా.... ఈ జన్మలో మార్చుకోలేను.... అప్పుడే మరి గత్యంతరం లేదంటావా అక్కా....?"

"లేదు చెల్లీ! మనం జీవచ్ఛవాలకి మల్లే జీవించాలి....గత్యంతరం లేదు" అంది జానకి కళ్ళు తుడుచుకొంటూ——

"అక్కా....." అంటూ వాపోతూ అక్కమీద వాలింది సరస్వతి. జానకి బావురుమంది. ఆ ఇద్దరి సరస్వతి కళ్ళపై పడి క్రిందికి జారుతున్నాయి. ★

Edited, Printed and Published by
NARLA VENKATESWAR RAO
at the "Indian Express" Press,
Old Madras Club Compound
"Clubhouse," Mount Road, Madras